www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

**ఇందిరమ్మ ఇళ్లు అర్హులకే ఇవ్వాలి..**
**మీ కార్యకర్తలకు కాదు అందే బాబయ్య..**



5

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 35 | శనివారం | 07 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4



## శ్రీశైలం డ్యామ్ భద్రమేనా?

తొలిఅడుగు, అమరావతి : 45 ఏళ్ల కిందట కట్టిన శ్రీశైలం రిజర్వాయర్‌ను 30 ఏళ్లుగా ఒక సమస్య వేధిస్తోంది. ఇప్పుడది ముదిరి.. డ్యామ్ భద్రతనే సవాల్ చేస్తోంది. ఇదే భారీ గొయ్యి. శ్రీశైలం రిజర్వాయర్ ఫ్యూచర్‌ని సందేహాస్పదంగా మారుస్తోంది. వరుసబెట్టి నిపుణులు రావడం.. పరిశీలించడం.. నివేదికలివ్వడం.. వెళ్లడం. ఇప్పుడు సైంటిస్టుల వంతొచ్చింది. ఇంతకీ శ్రీశైలం డ్యామ్ భద్రమేనా? ప్లంజ్

2లో..

## మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం..

- ఆలేరులో రూ.1500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం
- యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చామని వెల్లడి
- 60 కిలోల బంగారంతో యాదగిరిగుట్ట ఆలయ గోపురం నిర్మాణం

తొలిఅడుగు, ఆలేరు : నన్ను జైలుకు పంపిన వారిని గద్దె దించుతానని శపథం చేశానని, ఆ విధంగా తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆలేరు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, "నాకు ఇతర కోరికలేమీ లేవు. నన్ను జైలుకు పంపిన వ్యక్తిని పదవి నుంచి తొలగించాలనుకున్నాను.

2లో..



## మావోయిస్టు నాయకులను కోర్టులో హాజరుపర్చాలి




2లో..


తొలిఅడుగు, హైదరాబాద్ : ఛత్తీస్‌గఢ్ పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్టు నాయకులు బండి ప్రకాష్, నేషనల్ పార్క్ కార్యదర్శి దిలీప్, మద్దెడు ఏరియా కార్యదర్శి సీటు రామన్న, డీసీ సభ్యులు మున్నా, సునీత,

## కేటీఆర్‌కు సుప్రీం కోర్టు నోటీసులు



తొలిఅడుగు, హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు పేరుతో రూ.25 వేలకోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం తరలించిందంటూ కేటీఆర్ చేసిన ఆరోపణలు తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీశాయంటూ ఆత్రం సుగుణ ఫిర్యాదు చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో గత ఏడాది సెప్టెంబర్ 30న కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. తనపై తప్పుడు కేసును బనాయించారని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించగా.. జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 21న తుది తీర్పును వెలువరించింది. హైకోర్టు తీర్పును ఆత్రం సుగుణ మే 19న సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్ శుక్రవారం జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీషచంద్రశర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. సుగుణ పిటిషన్‌కు సమాధానం చెప్పాలంటూ ప్రతివాదులుగా ఉన్న కేటీఆర్, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఆగస్టు 25కు వాయిదా వేసింది.

- భర్తతో కలిసి ఆర్సీబీ విజయోత్సవ వేడుకకు వెళ్లిన అక్షత
- భయంకర సంఘటనను వివరించిన భర్త ఆశయ్
- నిమిషాల వ్యవధిలో జరిగిన ఈ దుర్ఘటన
- ఆర్సీబీ అంటే వారికి అమితమైన అభిమానం





## బెంగుళూరు తొక్కిసలాటలో సీఏ గోల్డ్ మెడలిస్ట్ మృతి

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట.. ఓ యువ జంట కలలకు సమాధి కట్టింది. వారి కుటుంబం, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయేలా చేసింది. భర్తతో కలిసి ఆర్సీబీ విజయోత్సవంలో పాల్గొనేందుకు వెళ్లిన సీఏ గోల్డ్ మెడలిస్ట్ అక్షత పాయ్.. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు. నిమిషాల వ్యవధిలో జరిగిన ఈ దుర్ఘటనతో ఆ దంపతుల కలలన్నీ విషాద జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి. తొక్కిసలాట సమయంలో ఏం జరిగిందో అక్షత భర్త ఆశయ్ వివరించారు.సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ తొలిసారి ఐపీఎల్ ట్రోఫీ గెలవడంతో బుధవారం (జూన్ 4) బెంగళూరులో పండగ వాతావరణం నెలకొంది. బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం వెలుపల వేలాది మంది జనసందోహం, అభిమానుల ఆనందోత్సవాలు, నినాదాలతో కోలాహలంగా కనిపించింది. క్రికెట్ అభిమానులకు, ముఖ్యంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులకు ఇది కల నిజమైన రోజు.ఈ ఉత్సాహంలోనే అక్షత, ఆశయ్

2లో..

## కోహ్లీపై పోలీసులకు ఫిర్యాదు



తొలిఅడుగు, డెస్క్ : బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు సన్మాన కార్యక్రమం సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీపై పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ దుర్ఘటనలో 11 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. నైజ హెూరాటగారర వేదిక తరఫున ఏఎం

2లో..



## బెంగళూరు తొక్కిసలాట ఘటన.. వెలుగులోకి దారుణాలు!

తొలిఅడుగు, బెంగళూరు : రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవంలో చిన్నస్వామి స్టేడియం వద్ద చోటు చేసుకున్న తొక్కిసలాటలో 11 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. మృతుల్లో ఒక్కొక్కరిది ఒక్కో కన్నీటి గాథ. వీరిలో తమిళనాడులోని తిరుప్పూర్ జిల్లా ఉడుమలైకు చెందిన వివేకానంద విద్యాలయ పాఠశాల కరస్పాండెంట్ కామాక్షి దేవి (28) కూడా ఉన్నారు. అవివాహిత అయిన కామాక్షి రాయల్ ఛాలెంజర్స్

2లో..

## భారత్‌లో మళ్లీ కరోనా వ్యాప్తి 5,300 యాక్టివ్ కేసులు

- రోజురోజుకు పెరుగుతున్న కరోనా వైరస్ కేసులు
- గడిచిన 24 గంటల్లో 498 కొత్త కొవిడ్ కేసులు నమోదు



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి ఆందోళనకరంగా మారుతోంది. కొంతకాలంగా తగ్గుముఖం పట్టిన మహమ్మారి, తిరిగి విజృంభిస్తుండటంతో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య ఐదు వేల మార్కును దాటింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ రోజు ఉదయం 8 గంటలకు విడుదల చేసిన తాజా సమాచారం ప్రకారం పలు కీలక వివరాలు వెల్లడయ్యాయి. గడిచిన 24

2లో..

## బెంగళూరు తొక్కిసలాటలో
# సీఏ గోల్డ్ మెడలిస్ట్ మృతి


**మొదటిపేజీ తరువాయి** అనే దంపతులు స్టేడియంలో జరిగే కార్యక్రమానికి హాజరై తమ అభిమాన క్రికెటర్లను చూద్దామని ఆశించారు. అయితే వారి ఆనందం అంతలోనే ఆవిరైపోయింది. స్టేడియం లోపలికి వెళ్తున్న క్రమంలో జరిగిన తొక్కిసలాటలో అక్షత ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఉత్తర కన్నడ జిల్లాకు చెందిన అక్షత పాయ్, ఆశయ్ అంబాలి.. ఇద్దరూ చిన్నప్పటి నుంచి క్రికెట్ అభిమానులు. అందులోనూ ఆర్సీబీ అంటే వారికి అమితమైన అభిమానం. విరాట్ కోహ్లి వారికి ఆరాధ్య క్రికెటర్. ఏడాదిన్నర క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ దంపతులు.. జీవితాంతం ఒకరికొకు తోడుగా ఉంటామని ఎన్నో కలలు కన్నారు. అక్షత చదువులో ఎప్పుడూ ముందుండేవారు. చార్టెడ్ అకౌంటెన్సీ పరీక్షల్లో గోల్డ్ మెడల్ సాధించి తన కుటుంబం మొత్తం గర్వపడేలా చేశారామె. వారిద్దరూ ఎప్పుడూ ఒకరికొకరు అండగా నిలిచేవాళ్లు.

## బెంగళూరు తొక్కిసలాట ఘటన.. వెలుగులోకి దారుణాలు!

బెంగళూరుకి వీరాభిమాని. ఆమె తల్లిదండ్రులకు ఏకైక కుమార్తె. బెంగళూరు రామమూర్తినగర్‌లో ఉంటూ అమెజాన్ ఇండియా కంపెనీలో పని చేస్తున్నారు. సంఘటన జరిగిన రోజున మధ్యాహ్నం 2.30 గంటలకు క్రికెటర్లను చూసేందుకు కామాక్షి కూడా వెళ్లింది. అయితే ఆ రోజు ఆఫీస్‌కి వెళ్లిన కామాక్షి క్రికెటర్లను చూసేందుకు మధ్యాహ్నం నుంచి సెలవు కోరి.. షిఫ్ట్ మధ్యలోనే స్టేడియంకి వెళ్లింది.

విరాట్ కోహ్లీ అభిమాని అయిన కామాక్షి ఆన్‌లైన్‌లో ఎంట్రీ పాస్‌లు అందుబాటులో లేనప్పటికీ చిన్నస్వామి స్టేడియంకి బయల్దేరి వెళ్లింది. స్టేడియంలోకి వెళ్లేందుకు పాస్ తీసుకోవాలనే తొందరలో తన ల్యాప్‌టాప్, బ్యాగ్‌ను కూడా డెస్క్‌లోనే వదిలేసింది. మెట్రోలో బయల్దేరిన కామాక్షి.. స్టేడియంకి వెళ్తున్నట్లు మెసేజ్ చేసింది. అదే ఆమె చివరి మెసేజ్. అయితే అనుకోకుండా స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో కిందపడిపోయి ప్రాణాలు విడిచింది. కామాక్షి మృతి చెందిన విషయం ఓ ఆసుపత్రి నుంచి కాల్ వచ్చిన తర్వాతే తమకు తెలిసిందని కొలిగ్ ఒకరు మీడియాకు తెలిపారు. దీంతో వెంటనే ఆస్పత్రికి చేరుకున్నామని అన్నారు. కామాక్షి మృతదేహం గురువారం మధ్యాహ్నం స్వస్థలం ఉడుమలైకు తీసుకొచ్చారు.

## భారత్‌లో మళ్లీ కరోనా వ్యాప్తి



**మొదటిపేజీ తరువాయి** గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా 498 కొత్త కరోనా కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. నలుగురు వ్యక్తులు ఈ వైరస్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో, దేశంలో ఇప్పటివరకు కొవిడ్ కారణంగా మరణించిన వారి మొత్తం సంఖ్య 55కు చేరింది. ప్రస్తుతం దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 5,364గా ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. కొత్తగా నమోదైన మరణాల్లో రెండు కేరళలో, పంజాబ్ మరియు కర్ణాటక రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించినట్లు ఆరోగ్య శాఖ నివేదిక పేర్కొంది. క్రియాశీల కేసుల విషయానికొస్తే, కేరళలో అత్యధికంగా 1,679 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కేరళ తర్వాత గుజరాత్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ రాష్ట్రాలు అధిక సంఖ్యలో యాక్టివ్ కేసులతో తర్వాత స్థానాల్లో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

## మావోయిస్టు నాయకులను కోర్టులో హాజరుపర్చాలి




**మొదటిపేజీ తరువాయి** మహేషలతోపాటు పదిమందికి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు శుక్రవారం సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణ ప్రకటన విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని ఓ గ్రామంలో మావోయిస్టు నేతలు సుధాకర్, మైలారపు అడేళ్లు అలియాస్ భాస్కర్, బండి ప్రకాష్, దిలీప్, రామన్న, మున్నా, సునీత, మహేషలతోపాటు పదిమందిని పోలీసులు ప్రాణాలతో పట్టుకున్నారన్నారు. సుధాకర్, భాస్కర్‌లను ఎన్‌కౌంటర్ పేరిట హత్య చేశారని, పోలీసుల అదుపులో ఉన్నవారిని కూడా హత్య చేసే ప్రమాదముందని, వారికి హాని తలపెట్టకుండా కోర్టులో హాజరుపర్చాలన్నారు. మావోయిస్టు పార్టీ ప్రకటించినట్టుగా కేంద్రం కూడా కాల్పుల విరమణ ప్రకటించి, శాంతిచర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

# శ్రీశైలం డ్యామ్ భద్రమేనా?

**మొదటిపేజీ తరువాయి** పూల్ సమస్యకు తెర పడే మార్గమెక్కడ..? అన్నదీ చర్చనీయాంశంగా మారింది.

శ్రీశైలం రిజర్వాయర్.. రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన జలాశయాల్లో ఒకటి. లక్షలాది ఎకరాల సాగుకు ప్రధాన ఆధారమైన కీలకమైన ప్రాజెక్టును ఎన్నో ఏళ్లుగా వేధిస్తోంది ప్లంజ్ పూల్ సమస్య. దీంతో భవిష్యత్తులో డ్యామ్ భద్రతకే ప్రమాదం తప్పదన్న హెచ్చరికల నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తమైంది. గతంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ నేతృత్వంలో స్పెషల్ టీమ్ వచ్చి శ్రీశైలం జలాశయాన్ని పరిశీలిస్తోంది. అత్యవసరంగా చేపట్టవలసిన పనులపై ప్రభుత్వానికి నివేదికలు సమర్పించింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జలాశయంపై దృష్టి సారించింది. ప్లంజ్ పూల్ సమస్యకు సంబంధించి సర్వే కోసం 14.7 కోట్ల రూపాయల నిధులు కూడా విడుదల చేసింది. ఇటు.. డ్యామ్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవలే సెంట్రల్ డిజైనింగ్ ఆర్గనైజేషన్ జలాశయాన్ని సందర్శించి.. ప్రస్తుతం డ్యామ్ భద్రతకు ఎలాంటి ముప్పు లేదని భరోసా ఇచ్చింది. కానీ.. డ్యామ్ ముందు భాగంలో 12 సిలిండర్లు దెబ్బతిన్నట్టు గుర్తించి.. వాటిని రీప్లేస్‌మెంట్ కోసం ప్రయత్నాలు జరిగాయి.



ప్రస్తుతం పూణేకు చెందిన సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్తల బృందం సభ్యులు డ్యామ్‌ను పరిశీలిస్తున్నారు. ప్లంజ్ పూల్‌పై మ్యాథమెటికల్ సర్వే ద్వారా లోతును, వెడల్పును కొలుస్తున్నారు.

**– అసలేమిటీ ప్లంజ్ పూల్ ?**

అసలేమిటీ ప్లంజ్ పూల్? శ్రీశైలం డ్యామ్ ఉనికిని ఎందుకు సవాల్ చేస్తోంది..? భారీ వర్షాలు, వరదల కారణంగా శ్రీశైలం డ్యామ్ ముందు భాగంలో లోతైన గుంత పడింది. గేట్లు ఎత్తినప్పుడు నీటి ప్రవాహానికి అడ్డంగా భారీ గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా మారుతుంది. ఈ తరహా గొయ్యిని ఇరిగేషన్ భాషలో ప్లంజ్ పూల్ అని పిలుస్తారు. 45మీటర్ల లోతు.. 270 వెడల్పు.. 400 అడుగుల పొడవున విస్తరించింది. 1996లో వచ్చిన భారీ వరదలతో ఏర్పడిన గొయ్యి ఆ తర్వాత.. 2009 నాటి వరదలతో మరింత విస్తరించింది. 25 లక్షల క్యూసెక్కుల వరద రావడంతో శ్రీశైలం డ్యామ్ ఓవర్‌ఫ్లో అవ్వడం అప్పట్లో సంచలనమైంది. శ్రీశైలం డ్యామ్ గేట్ల ముందు ఏర్పడిన ఈ గొయ్యి పునాదుల వరకు విస్తరిస్తే.. డ్యామ్ కొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నది నిపుణుల ఆందోళన. సీడబ్ల్యూసీ, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ సంస్థలు సైతం ఈ మేరకు రిపోర్టులిచ్చాయి.

# కోహ్లిపై పోలీసులకు ఫిర్యాదు

**మొదటిపేజీ తరువాయి** వెంకటేశ్ అనే వ్యక్తి కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఫిర్యాదు చేశారు. ప్రముఖ క్రికెటర్ అయిన కోహ్లీపై చర్యలు తీసుకోవాలని ఆయన తన ఫిర్యాదులో కోరారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు, ఇప్పటికే ఈ ఘటనపై నమోదైన ఎఫ్ఐఆర్‌తో కలిపి దీనిని కూడా విచారణకు పరిగణనలోకి తీసుకుంటామని వెంకటేశ్ కు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఈ తొక్కిసలాట ఘటనపై కర్ణాటక పోలీసులు ఇప్పటికే నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో, ఆర్‌సీబీ ఫ్రాంచైజీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) పాలక కమిటీలు అవసరమైన అనుమతులు లేకుండానే విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాయని పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇందులో సెక్షన్ 105 (హత్యతో సమానం కాని నేరపూరిత నరహత్య), 115(2) (స్వచ్ఛందంగా గాయపరచడం), 118(1) (ప్రమాదకర ఆయుధాలు లేదా సాధనాలతో స్వచ్ఛందంగా గాయపరచడం లేదా తీవ్రంగా గాయపరచడం), 118(2) రెడ్‌విత్ సెక్షన్ 3(5) (ఉమ్మడి ఉద్దేశంతో పలువురు వ్యక్తులు చర్యకు పాల్పడినప్పుడు స్వచ్ఛందంగా తీవ్రంగా గాయపంచడం), 190 (చట్టవిరుద్ధంగా గుమికూడటం), 132 (ప్రభుత్వ ఉద్యోగిని అడ్డుకోవడానికి నేరపూరిత బలప్రయోగం), 125 (ఎ) (తప్పుడు అఫిడవిట్ దాఖలు చేయడం), 125(బి) (మానవ ప్రాణాలకు హాని కలిగించే నిర్లక్ష్యపూరిత చర్యలు) ఉన్నాయి. ఇదిలా ఉండగా, తొక్కిసలాట ఘటనకు సంబంధించి కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో మరో రెండు అదనపు కేసులు నమోదయ్యాయి. తొక్కిసలాటలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన రోలాండ్ గోమ్స్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆర్‌సీబీ ఫ్రాంచైజీ, కేఎస్‌సీఏ, డీఎన్ఏ సంస్థలపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 125(ఎ) కింద కేసు నమోదు చేశారు. "ఆర్‌సీబీ సోషల్ మీడియాలో పోస్ట్ చూడటంతో వేడుకను





చూడటానికి నా స్నేహితులతో కలిసి వచ్చాను. ఓపెన్ బస్‌లో ఊరేగింపు ఉంటుందని ప్రకటించారు. గేట్ నంబర్ 17 వద్ద లోపలికి వెళుతుండగా భారీగా తోపులాట జరిగింది, దీంతో నా భుజం కీలు జారింది" అని గోమ్స్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు, బీజేపీ ప్రతినిధి బృందం కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిర్యాదు చేసింది.

# మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం..

**మొదటిపేజీ తరువాయి** దించడమే కాకుండా, ఆ కుర్చీలో కూడా కూర్చున్నాను. నా జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నాను. ఇకపై మీ (ప్రజలు) లక్ష్యాలను నెరవేర్చడానికే ఒక సోదరుడిగా కష్టపడతాను. నన్ను జైల్లో పెట్టిన వ్యక్తిని పడగొడతానని జైలు నుంచి బయటకు వచ్చిన రోజే తొడగొట్టి చెప్పాను" అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గంలో పర్యటించి, సుమారు రూ.1500 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. అదే సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి గురించి మాట్లాడుతూ, "యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు స్వేచ్ఛగా నిద్రించేలా, ఆటోలు యథావిధిగా నడిచేలా చర్యలు తీసుకుంటాం. యాదగిరిగుట్ట ఆలయ గోపురం నిర్మాణానికి 60 కిలోల బంగారం కేటాయించాలని నిర్ణయించాం. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో తెలంగాణలో యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వైటీడీఏ) ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను విశ్వవిద్యాలయ స్థాయికి అభివృద్ధి చేస్తాం" అని ముఖ్యమంత్రి వివరించారు. "ఎవరు అడ్డుపడినా మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతాం. నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. దేశంలో సబర్మతి, గంగా నదులను ప్రక్షాళన చేయగలిగినప్పుడు, మూసీ నదిని ఎందుకు శుద్ధి చేయకూడదు?" అని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం బెంగళూరు, చెన్నై, ఢిల్లీ నగరాలతో పోటీ పడదని, టోక్యో, న్యూయార్క్ నగరాలతోనే పోటీ పడి అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. "బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నవారా నన్ను ప్రశ్నించేది? వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని చెప్పి అక్కడి ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని ఏమాత్రం పట్టించుకోలేదు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు" అని ఆయన ఆరోపించారు.

ప్రజలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాష్ట్ర బడ్జెట్ రూ.20 లక్షల కోట్లు ఉంటే, కేవలం రూ.2 వేల కోట్లతో పూర్తి చేయాల్సిన ఎస్సెల్బీసీ ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేకపోయారు. పదేళ్లలో ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు. యాదగిరిగుట్టలో అపచారాలకు పాల్పడినందుకే బీఆర్ఎస్ పరిస్థితి ఇలా తయారైంది. మీరు చేసిన పాపాల వల్లే ఈ దుస్థితి వచ్చింది" అని సీఎం అన్నారు.

"తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే స్వయంగా చెప్పారు. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. అది డీఆర్ఎస్.. అంటే దెయ్యాల రాజ్య సమితి. ఈ కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటాను. ఇందుకు పార్టీ కార్యకర్తల పూర్తి సహకారం కావాలి" అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## గజ్వేల్ రైల్వే బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు

తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 06 : గజ్వేల్ రైల్వే బ్రిడ్జి, వద్ద రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సిద్దిపేట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ, ఐపీఎస్ మేడమ్ గారి ఆదేశానుసారం మేరకు గజ్వేల్ సీఐ మురళీ ఆధ్వర్యంలో గజ్వేల్ ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేస్తూ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్, ఆర్సి, హెల్మెట్ చెకింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు వాహనదారులలో ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రిబుల్ రైడింగ్ పై ప్రతిరోజు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు



నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

## మణుగూరు ఏరియా మనుగడకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

- కొత్త గనులతో పాటు ఉన్న గనులకు విస్తరణ అనుమతులు సాధించాలి
- తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి వినతి పత్రం అందజేసిన ఐ ఎఫ్ టి యు నాయకుడు యస్ డి నా సర్ పాషా

తొలిఅడుగు, మణుగూరు, జూన్ 06 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా మనుగడకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలనీ దీనికై కొత్త గనులతో పాటు ఉన్న గనులకు విస్తరణ అనుమతులు సాధించాలనీ కోరుతూ శుక్రవారం నాడు హైదరాబాదు మినిస్టర్స్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి వినతి పత్రం అందజేసినట్లు గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్ డి నా సర్ పాషా విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి ఇలాగే కొనసాగితే మరో మూడు ఏళ్లకు మించి మణుగూరు మనుగడ ముందుకు కొనసాగదని కొత్త గనులకు అనుమతులు రాకపోయినా మణుగూరు ఓసి విస్తరణ పనులు నిలిచిపోయినా మణుగూరు ఏరియా భవిష్యత్తు ప్రశ్నార్థకం కానున్నదని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని మణుగూరు ఓసి విస్తరణలో ఎదురవుతున్న ఆటంకాలను అధిగమించాలని రైతుల న్యాయమైన డిమాండ్ పరిష్కరించి గ్రామ సభలు విజయవంతం అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన కోరారు. అలాగే సింగరేణి వ్యాప్తంగా కొత్త బొగ్గు గనులు ప్రారంభం కాకపోతే తెలంగాణ వెలుగు రేఖ దక్షిణాది పరిశ్రమల ఆయువుపట్టు ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న సింగరేణి పై నీలిమబ్బులు కమ్ముకొను న్నాయని సింగరేణి పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. విషయాన్ని ఎంతో ఓపికగా విని సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## టిపిటిఎఫ్ బడిబాట ప్రచారం





తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 06 : టి పి టి ఎఫ్ బడిబాట ప్రచారంలో భాగంగా ప్రాథమిక పాఠశాల కోనాపూర్ మండల్ గజ్వేల్ యందు బడిబాట కళాజాత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక ప్రధానోపాధ్యాయులు జె శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో జరిగింది ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మీయొక్క పిల్లల భవిష్యత్తుకు కృషి చేసే ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి రాజులు పాల్గొని, మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు తల్లిదండ్రులు పిల్లలను పంపి వారి యొక్క కష్టార్జితం వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్యను పొందవలసిందిగా కోరారు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాలైన మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని వాటిని పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించుకొని పిల్లల భవిష్యత్తుకు కృషి చేయాలని చెప్పారు, మరియు సీనియర్ నాయకులు పి ఎల్లయ్య గారు మరియు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, మరియు ప్రజ్ఞాపూర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో కళాబృందం పాల్గొన్నారు.

# ఉపాధి కోసం వెళితే వారికి చుక్కలే

- నిరుద్యోగ యువతకు ఉపాధి కరువు
- భూములు ఇచ్చిన.. పని దొరకదు
- భూ నిర్వాసితుల పట్ల సింగరేణి అధికారుల సవతి తల్లి ప్రేమ
- కలెక్టర్ ఆదేశాలు ఇచ్చిన లెక్కచేయని సింగరేణి యాజమాన్యం
- ఎస్ఎంఎస్ ప్లాంట్లు ఓ అధికారి వింత పోకడ
- పైసలు ఇస్తేనే పనులు
- ఒకొక్క ఉద్యోగానికి ఒక్కొక్క రేటు
- సీఎండీ సాబ్.. జరా ఇటు చూడరా
- ఆదివాసి బిడ్డలకు న్యాయం చేయండి

తొలిఅడిగు, మణుగూరు, జూన్ 06 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలొ వేగంగా వివిధ గనులతో విస్తరిస్తున్న మణుగూరు ఏరియాలో ఓబి కంపెనీలతో పాటు సింగరేణి సంస్థలో కూడా కాంట్రాక్ట్ పద్ధతిన సింగరేణి సంస్థ కోసం భూములు కోల్పోయిన నిరుద్యోగ యువతకు 80 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, సింగరేణి సంస్థ సీ అండ్ ఎండి ఎన్ బలరాం నాయక్ ఆదేశాలు జారీ చేశారని, అయినా మణుగూరు ఏరియాలో ఆ ఆదేశాలను స్థానిక అధికారులు పక్కన పెడుతూ తమకు తామే అధికారులు అంటూ తన పని తామే చేసుకుంటున్నారని, ఇదెక్కడి న్యాయమని సామాజిక సేవకులు కర్నె బాబురావు అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాకు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. స్థానిక నిర్వాసిత యువతకు పని కల్పించడంలో మాత్రం సింగరేణి యాజమాన్యం అలసత్వం వహిస్తుందని బాబురావు మండిపడ్డారు. మణుగూరు ఏరియాలో ఓబి కంపెనీలలో ఎస్ఎంఎస్ ప్లాంట్ లో ఎంతమంది ఎంతమంది స్థానిక యువతకు పని కల్పించారో సింగరేణి యాజమాన్యం సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. ఓవైపు పొట్టకూటి కోసం ఉపాధి కల్పించాలంటూ స్థానిక జి ఎం కార్యాలయం మణుగూరు ఓ సి, ఎస్ఎంఎస్ ప్లాంట్ కార్యాలయం చుట్టూ గత మూడు నెలలగా భూ నిర్వాసితులు తిరుగుతున్న కానీ, ఎస్ఎంఎస్ ప్లాంట్ మేనేజర్ స్థానిక సింగరేణి అధికారులు లోపలికి అనుమతించకుండా భూ నిర్వాసితుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ అవమానపరిచిన ఘటనలు అనేకం ఉన్నాయని ఇదెక్కడి న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఓవైపు భూములు ఇచ్చిన యువత సహకారంతోనే మీరు ఈరోజు కుర్చీలోకూర్చున్నారని, యువతకు పని కల్పించకుండా అవమాన పరచడం తగ్గదన్నారు. స్థానిక ఎస్ఎంఎస్ ప్లాంట్ లో స్థానిక యువతకు పని కల్పించకుండా ఓ అధికారి ప్రతి ఉద్యోగానికి ఒక్క రేట్ నిర్దేశించి అమ్ముకుంటున్నారని దీనిపై ఆ ప్లాంట్ యాజమాన్యం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తమకు ఉపాధి కల్పించాలని భూ నిర్వాసితులు జిల్లా కలెక్టర్ ను కలసి కొరడంతో తక్షణమే స్పందించిన కలెక్టర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని స్థానిక సింగరేణి అధికారులను ఆదేశించిన కనీసం స్థానిక అధికారులు కానీ, యాజమాన్యం కానీ, ఎస్ఎంఎస్ ప్లాంట్ కాంట్రాక్టర్ గాని కనికరం చూపలేదన్నారు. భూ నిర్వాసిత ఎగ్గడగూడెం, కొమ్ముగూడెం, పద్మగూడం, తిర్లాపురం , రామానుజవరం, గ్రామాలకు చెందిన యువతకు పని కల్పించడంలో స్థానిక ఎస్ఎంఎస్ ప్లాంట్,అధికారులు యాజమాన్యం తీరు గర్హనీయమన్నారు. యువతకు పని కల్పించకుండా ఆ యాజమాన్యం అన్యాయం చేస్తుందన్నారు. భూములు తీసుకునే ముందు ఉద్యోగాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పిన సింగరేణి అధికారులు, భూ నిర్వాసిత బాధితులు తీరా ఆఫీసుకి వెళ్తే తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని,ఎస్ఎంఎస్ ప్లాంట్ లో భూ నిర్వాసితులని కాదని బయటి వారికి ఉపాధి కల్పిస్తున్న అధికారి పై తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సింగరేణి జిఎం తక్షణం జోక్యం చేసుకొని స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. లేనిచో



స్థానిక భూ నిర్వాసిత యువతకు అండగా నిలసి త్వరలోనే సింగరేణి సి అండ్ ఎండిని కలసి భూ నిర్వాసితులకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తామని కర్నే బాబురావు తెలిపా

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

తొలిఅడుగు, జూన్ 06: మండల పరిధి గోనేపల్లి గ్రామానికి చెందిన రాజయ్య కొద్దిరోజుల క్రింద అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న కురుమ సంఘం మండల అధ్యక్షులు అక్కి .సంతోష్ కుమా కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తిరుపతి, రవి, నర్సింలు,తిరుపతి,



పరుశరాములు, గోపాల్, భూపతి ,తదితరులు పాల్గొన్నారు.


## వీణవంక మండల్ బొంతుపల్లి గ్రామంలో భూలక్ష్మి మా లక్ష్మి పోచమ్మ తల్లి ప్రతిష్టాత్మకం, బోనాలు

తొలి అడుగు, ఇల్లంతకుంట, జూన్ 06 : భూలక్ష్మి మా లక్ష్మి పోచమ్మ తల్లి ప్రతిష్టాత్మకం బోనాలు సందర్భంలో మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచ్ నల్లగొని వనజ రమేష్ ఆధ్వర్యంలో బొంతుపల్లి గ్రామ ప్రజల ఆరోగ్య ఐశ్వర్యం తో సంతోషంగా ఉండాలని వాళ్ల కుటుంబ సభ్యులతో సహా దేవదులను గ్రామ ప్రజలందరికీ ఐశ్వర్యం ఆరోగ్యం ఉండాలని కోరుకుంటూ మీ మాజీ ఎంపిటిసి నల్లగొని రమేష్ వనజల్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## తల్లి పేరుతో ఒక మొక్క నాటండి





– మొక్కను నాటుతున్న బీజేపీ మండల అధ్యక్షుడు

తొలిఅడుగు, వర్గల్, జూన్ 06 : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పదవి కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని వర్గల్ మండల బిజెపి అధ్యక్షుడు బొలిపల్లి తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. కాలుష్య కారకాలను తగ్గించుకుంటూనే చెట్ల పెంపకానికి అందరూ నడుంబిగించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం వర్గల్ మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో మొక్కను నాటారు. పర్యావరణాన్ని కాపాడుతూ క్షేత్రస్థాయిలో ఎంతోమంది పుడమితల్లికి సేవ చేస్తున్నారని, వారందరి నుంచి మనమంతా స్ఫూర్తి పొం దాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అసలు పాత్రికేయులకు రక్షణ ఎక్కడ ?

- రెపోర్ట్రర్ లు అంటే వెలువ లేదా ?
- సామాన్య ప్రజలకు సమాచారాన్ని అందించే పాత్రికేయులకు రక్షణ కరువు
- మరి మద్యం మత్తులో దర్భాషలాడిన యూవకుని మీద కఠిన చెర్యలు ఉండేనా ?
- హుజురాబాద్ పోలీస్ వారు చెర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చుసేనా ?
- తీవ్ర ఆగ్రహం లో తొలిఅడుగు ప్రతినిధులు




తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 06 : హుజురాబాద్ మండలంలోని శలపల్లి ఇందిరానగర్ గ్రామపంచాయితీ లో గల కొత్త కాలనీ గ్రామంలో తొలి అడుగు ప్రతినిధి హుజురాబాద్ నుంచి జమ్మికుంట కు వెళ్లే క్రమంలో ఒక్క కిరణం దుకాణం దగ్గర మంచినీరు బాటిల్ కొనుగోలు కోసం ఆగగా ఓ వివాహ భరతు జరుగుతున్న క్రమంలో హుజురాబాద్ మండలం శలపల్లి ఇందిరానగర్ గ్రామా పంచాయతీ కొత్త కాలానికి చెందిన యూవకుడి హల్చల్ ను సృష్టించాడు . ఆ క్రమంలో తొలిఅడుగు పాత్రికేయుడు ఎం జరిగింది అని ఆ యూవకుణ్ణి అడుగగా పాత్రికేయుడు మీద దుర్భాషలాడుతూ నిన్ను చంపేస్తానని నువ్వు ఎవ్వడివి ని బ్రతుకు ఎంత నిన్ను భూమి మీద లేకుండా చేస్తా అని దురుసుగా అహంకారంతో దుర్భాషలాడుతూ అవమానపరిచినా సంఘటన అ గ్రామంలో జరిగింది . తక్షణమే హుజురాబాద్ సీఐ ఆ యూవకునిమీద కఠినమైన చర్యలు తీసుకొని ఎఫైర్ చేసి చెర్యలు తీసుకోవాలని పాత్రికేయులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయుటకు వెళ్లనున్నారు . ఈలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీస్ వారిని కోరుతున్నారు . ఈ సంఘటనలో జమ్మికుంట మండల్ రిపోర్ట్రర్ , హుజురాబాద్ ఆర్ సి రిపోర్ట్రర్ , ఆగ్రహం వ్యక్తం చేసారు .

## మా మూడు వందల కుటుంబాల ఇండ్ల స్థలాల పట్టా భూమి అక్రమ పట్టాకు గురైంది

- భూ భారతి సదస్సులో దళిత కాలనీ వాసులు ఫిర్యాదు
- ధరణి మా దళితుల బ్రతుకులు దరిద్రంగా మార్చిందని ఆవేదన
- తిరిగి తమ భూమి తమ కాలనీ పేరు మీద పట్టా చేయాలని విజ్ఞప్తి



తొలిఅడుగు, జమ్మికుంట, జూన్ 06 : మూడు వందల కుటుంబాల ఇండ్ల స్థలాల పట్టా భూమి,అక్రమ పట్టాకు గురైందని,వెంటనే తమ సమస్యను పరిష్కరించాలని,గురువారము దళిత కాలనీ వాసులు గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి సదస్సులో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా దళిత కాలనీవాసులు మాట్లాడుతూ...తమకు గ్రామ శివారులో సర్వే నెంబర్ 169/%ఋ% లో 2.31 గుంటల ఇండ్ల స్థలాల పట్టా భూమి కలదని దానిని తమ గ్రామానికి చెందిన నిమ్మకాయల నర్సయ్య తండ్రి మల్లయ్య అక్రమ పత్రాల సృష్టించి గ్రామ పంచాయతీ ధృవీకరణ పత్రం ఆధారంతో ధరణిలో అక్రమ పట్టా చేసుకున్నాడని తెలిపారు.ధరణితో మా దళిత కుటుంబాల బ్రతుకులు దరిద్రంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై తాము గత మూడు సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ పట్టా చేసుకున్న నిమ్మకాయల నర్సయ్య తండ్రి మల్లయ్య పేరును,భూ రికార్డుల నుంచి తొలగించి,తిరిగి తమ దళిత కాలనీ పేరు మీద పట్టా మార్పిడి చేయాలని వేడుకున్నారు.


## 20 సంవత్సరాల అనంతరం ఘనంగా జడ్పీహెచ్ ఎస్ చెల్పూర్



– గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనం

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 06 : కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ ఎస్) చెల్పూర్‌లో 2005-06 బ్యాచ్ విద్యార్థులు 20 సంవత్సరాల అనంతరం ఘనంగా గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఒకరినొకరు సుదీర్ఘ కాలం తరువాత తిరిగి కలుసుకుని తమ బాల్య స్నేహాలను, అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి పాఠశాలలో పనిచేసిన ప్రధానాధ్యాపకులు నరసింహారెడ్డి , రాజయ్య , ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు, ఎన్‌టీఆర్ సార్, నవీన్ రెడ్డి, హిమాన్షు కుమార్, స్వర్ణలత , కృష్ణమూర్తి , ఆగయ్య , మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులతో తమ మధురానుభూతులను పంచుకున్నారు. విద్యార్థులు తమ గురువుల ఆశీర్వాదాలను తీసుకుని, వారికి పూలహారాలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులే సొంతంగా ఏర్పాటు చేసి, ఆటపాటలతో ఆసక్తికరంగా నిర్వహించారు. ఉపాధ్యాయులందరూ తమ పూర్వ విద్యార్థులకు ప్రాముఖ్యత గల సలహాలు, జీవిత పాఠాలు అందించారు.ఈ సమ్మేళనం విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేసింది. ఇది మానవ సంబంధాల విలువను గుర్తు చేసే మధురమైన స్మృతిగా నిలిచిపోయింది అని విద్యార్థులు తెలిపారు .

## సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇంటి తో సాకారం



తొలిఅడుగు, ఇల్లంతకుంట, జూన్ 06 : జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి, ధర్మారం ఏరియాలలో పలువురు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసి భూమి చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. దేశిని కోటి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరం నుండి సొంత ఇల్లు లేక కిరాయి ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుపేదల కళలను సహకారం చేస్తూ వాళ్ళ పెదాలపై చిరునవ్వును చూడాలని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడతల ప్రణవ బాబు ఈ ప్రాంత ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి తాజా మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. మారేపల్లి బిక్షపతి. పిట్టల శ్వేతా రమేష్. దేశిని రాధా సదానందం. కాంగ్రెస్ నాయకులు ముద్దు మల్ల రవి పోతుల శ్రీనివాస్ వినయ్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# యోగ క్యాలెండర్ రిలీజ్ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 06 : షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయుష్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో 11 ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ సందర్భంగా షాద్నగర్ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ యోగా అనేది ప్రతి ఒక్కరికి అవసరము , వారి వారి యొక్క ఆరోగ్యాలను కాపాడుకోవాలి అంటే ప్రతి ఒక్కరు కూడా తప్పకుండా ప్రతిరోజు ఆరోగ్యం కోసము ఒక్క గంట సేపు ఎక్సర్సైజులు మరియు యోగా తప్పకుండా చేసుకోవాలని మరియు ఈనెల జూన్ 21 జాతీయ యోగ డే 10 సంవత్సరములు దాటి, 11వ సంవత్సరం యొక్క యోగా డే దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ కూడా జూన్ 21 యోగా డే రోజు పాల్గొని యోగా చేయాలని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు చెంది తిరుపతి రెడ్డి, ఖదీర్, నర్శింలు, డాక్టర్ జి. షీలా మేడం , డాక్టర్ జయ ప్రకాష్ ,హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు,ఫార్మసిస్ట్ లు బాబు చిన్మయ రంగా, వరలక్ష్మి, ఈశ్వరి, యోగ ఇన్స్టక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..



# సంపాదకీయం

విధానాలతోనే పర్యావరణ విధ్వంసం

ఐక్యరాజ్యసమితి మానవతావాద చీఫ్ జారీ చేసిన తాజా హెచ్చరిక ప్రకారం 14,000 మంది పాలస్తీనా పిల్లలు ఆకలితో మరణం అంచున ఉన్నారు. దాదాపు 20 నెలలు అంతర్జాతీయంగా గుర్తించిన మారణహోమం భయానక దృశ్యాలు మన వైపు తిరిగి చూస్తున్నాయి. ఇది అభివృద్ధి చెందుతున్న నాగరికతను ప్రత్యక్షంగా నాశనం చేయడం, స్థానిక ప్రజలను బలవంతంగా స్థానభ్రంశం చేయడం, క్రూరమైన హత్యలకు మన తెరలను స్తబ్ధుగా చేసింది. నిస్పృహకు గురిచేసింది. శిథిలాల పర్వతంగా మారిన గాజా చిత్రాలు, విధ్వంసక చర్యలు మన ప్రపంచ భవిష్యత్తుకు ఎలాంటి అర్థాన్ని ఇస్తాయో చూపించే భయంకరమైన చిత్రం మాత్రమే.అంతర్జాతీయ సమాజంలో లేదా ప్రపంచ క్రమంలో కూడా ఈ పరిమాణంలో విధ్వంసం ఆపగల నైతిక దిక్సూచి ఉందనే అపోహను బద్దలు కొట్టింది. పాలస్తీనాలో జరుగుతున్నది ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో స్థానిక భూములు, సంస్కృతి, ఉనికిని బెదిరించే విధ్వంసం, స్థానభ్రంశం ధోరణులను పరిశీలిస్తే మన భవిష్యత్ సైతం ఆందోళనకరంగా కనిపిస్తుంది. స్థానిక ప్రజలు సంరక్షకులుగా ఉన్న పర్యావరణాన్ని నాశనం చేయడం, సహజ వనరులను దోచుకోవడం, విధ్వంసకర అభివృద్ధి ఎజెండా ద్వారా కార్పొరేట్ దోపిడీని మరింతగా చేయడం రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. వాతావరణ మార్పుపై బోర్డు రూమ్ చర్చలు ప్రపంచ వేదికలపై కొనసాగుతున్నప్పటికీ, ఎయిర్ కండిషన్డ్ హాళ్ల వెలుపల ఎదురుచూస్తున్న ప్రపంచం తీవ్రమైన ప్రమాదంలో ఉంది. భారతదేశంలో మనం అక్షరాలా వేడిని ఎదుర్కొంటున్నాం. 76% మంది భారతీయులకు నివాసంగా ఉన్న 57% భారతీయ జిల్లాలు ప్రస్తుతం తీవ్రమైన వేడి పరిస్థితుల కారణంగా 'అధిక' నుండి 'చాలా ఎక్కువ' ప్రమాదంలో ఉన్నాయని కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (సిఇఇడబ్ల్యు) తన తాజా అధ్యయనంలో నివేదించింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా వాతావరణ వ్యవస్థల్లో మార్పులు విపత్తుల ప్రమాదకరమైన పెరుగుదలకు భారతదేశం కేంద్రంగా ఉంది.2025 వాతావరణ ప్రమాద సూచికలో భారతదేశం 1993 నుండి 2022 వరకు తీవ్ర వాతావరణ సంఘటనల వల్ల తీవ్రంగా ప్రభావితమైన దేశాలలో 6వ స్థానంలో ఉంది. హిమాలయ ప్రాంతం బహుళ విపత్తులను చూసింది. భూకంపాలు, కొండచరియలు విరిగిపడటం, హిమానీనదాలు, వరదలు, భారీ వర్షపాతం సంఘటనలు పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణ నష్టానికి దారితీశాయి.

ఒడిశా వంటి రాష్ట్రాలు తరచుగా తుఫానుల బాధితులుగా మారుతున్నాయి. దీనివల్ల భారీ స్థానభ్రంశాలు సంభవిస్తున్నాయి. అనేక భారతీయ రాష్ట్రాలు కాలానుగుణ వరదల కారణంగా పెద్ద ఎత్తున వినాశనాన్ని ఎదుర్కొంటున్నాయి. 2012- 2022 మధ్య సిఇఇడబ్ల్యు విడుదల చేసిన 2024 నివేదిక ప్రకారం, భారతదేశంలో 55% తహసీళ్లలో వర్షపాతం పెరగడంతో, అస్తవ్యస్త వర్షపాతం నమోదైంది. గ్లోబల్ వార్మింగ్, మెరుగైన గ్రీన్‌హౌస్ ప్రభావం దృగ్విషయం, అనియంత్రిత గ్రీన్ హౌస్ వాయు (జిహెచ్‌జి) ఉద్గారాలకు కారణమని చెప్పవచ్చు. ఈ ఉద్గారాలు శిలాజ ఇంధనాల విచక్షణారహిత వినియోగం, నిర్మాణం, తయారీ, వెలికితీత కార్యకలాపాలు, స్థిరమైన అభివృద్ధి వంటి విధ్వంసక అభివృద్ధి కార్యకలాపాల ఫలితంగా ఉన్నాయి.అటవీ నిర్మూలన, కాలుష్యం, వ్యర్థాల ఉత్పత్తి కారణంగా పర్యావరణ విధ్వంసం కూడా ఉంది. మన దేశం గ్లోబల్ వార్మింగ్ అసమాన ప్రభావాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ, దాని శిలాజ ఇంధన ఆధారిత కార్బన్ ఉద్గారాలు 2023లో అమెరికా, చైనా తర్వాత ప్రపంచంలో 3వ అత్యధికంగా ఉన్నాయి. ఉద్గారాలను తగ్గించడానికి బొగ్గు ఉత్పత్తిని మందగించడానికి బదులుగా, భారతదేశం బొగ్గు ఉత్పత్తి 2024-2025లో రికార్డు స్థాయిలో 1047 మెట్రిక్ టన్నుల వృద్ధిని నమోదు చేసింది. ఇది గత సంవత్సరం నుండి 4.99% వృద్ధిని సూచిస్తుంది. మైనింగ్ చట్ట సంస్కరణలు బొగ్గు కోసం ఈ ప్రోత్సాహానికి సహకరించాయి. ప్రైవేట్ మైనింగ్‌ను సులభతరం చేశాయి. అభివృద్ధి కార్యకలాపాల కోసం విపరీతంగా జరుగుతున్న అటవీ నిర్మూలన అటవీ విస్తీర్ణంలో నష్టానికి దారితీస్తుంది. కార్బన్ ఉద్గారాలను పెంచడానికి దోహదం చేస్తోంది. అభివృద్ధి కార్యకలాపాలను సులభతరం చేయడానికి, 'సులభతర వ్యాపారం' కోసం పర్యావరణం, అటవీ, సహజ వనరులను నియంత్రించే రక్షణ చట్టాలను క్రమపద్ధతిలో రద్దు చేశారు. ఇది అటవీ మళ్లింపు, సహజ వనరుల దోపిడీ, అనాలోచిత, అధిక ప్రభావ ప్రాజెక్టులకు నిర్మాణ అనుమతులను సులభతరం చేయడానికి అనుమతించింది. భూమి, పర్యావరణం, సహజ వనరులపై హక్కును రక్షించడానికి పర్యావరణ, భూమి, స్వదేశీ రక్షకులు, ఉద్యమాలు చేసిన సుదీర్ఘ పోరాటాల తర్వాత అమలులోకి వచ్చిన విధానం, చట్టపరమైన, సంస్థాగత ప్రక్రియలు తీవ్ర బలహీనతలను ఎదుర్కొన్నాయి. తప్పులను క్రమబద్ధీకరించడం ద్వారా హక్కుల అమలును కష్టతరం చేస్తున్నాయి. చట్టాన్ని మార్చినప్పుడు, ఉల్లంఘనలకు పరిష్కారాన్ని పొందే ప్రభావిత వర్గాల హక్కులను ఇది తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ప్రాజెక్టులకు అనుమతుల మంజూరును నియంత్రించే ముఖ్యమైన చట్టాలు గణనీయంగా బలహీనపడ్డాయి, వాటిలో 100కు పైగా సవరణల ద్వారా 2006లో పర్యావరణ ప్రభావ అంచనా నోటిఫికేషన్ (ఇఐఎ), 100కు పైగా సవరణల ద్వారా విచ్ఛిన్నమైంది. 2019లో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నోటిఫికేషన్, 1980లో అటవీ సంరక్షణ చట్టానికి ఇటీవల చేసిన సవరణలు, అనేక ఇతర చట్టాలు ఉన్నాయి. దీని వలన ఈ చట్టాలలో చేర్చిన విలువైన హక్కులు, రక్షణలు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. పర్యావరణ అనుమతిని మంజూరు చేయడానికి ముందు కఠినమైన ఇఐఎ ప్రక్రియను అనుసరించకుండా ముందస్తు అనుమతి పొందకుండా అలా చేయడం చట్టవిరుద్ధం అయ్యే చోట, ప్రాజెక్టుల పర్యావరణ ప్రభావ అంచనాను మినహాయించడం, పరిమితులను మార్చడం ద్వారా, ఇప్పుడు కొన్ని ప్రాజెక్టులు కొనసాగడం సాధ్యమవుతుంది. చారిత్రకంగా, పర్యావరణపరంగా దుర్బలమైన, జీవవైవిధ్యం కలిగిన అటవీ ప్రాంతాలను రక్షించి, నివసించిన ఆదివాసీ వర్గాల వ్యక్తిగత, సమాజ హక్కులు 2006 అటవీ హక్కుల చట్టం, 1996 పంచాయతీల (షెడ్యూల్ ప్రాంతాలకు పొడిగింపు) చట్టాన్ని స్పష్టంగా ఉల్లంఘించడం, నీరుగార్చడం ద్వారా తిరస్కరిస్తున్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యుత్ మొదలైన వాటికి సంబంధించిన ప్రాజెక్టుల కోసం, స్థానిక, ప్రభావిత వర్గాల ఉచిత ముందస్తు సమాచార అనుమతి (ఎఫ్‌పిఐసి)ని నిర్ధారించడానికి ప్రజా సంప్రదింపులు, తప్పనిసరి ప్రక్రియలు తరచుగా దాటేస్తున్నారు..

## జనం సాక్షి ఎడిటర్ రెహమాన్ పై కేసు నమోదు చేయడాన్ని ఖండిస్తున్నాము.. వెంటనే ఆ కేసును ఎత్తివేయాలి..

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 06 : జనం సాక్షి ఎడిటర్ రెహమాన్ పై రాజోలు పోలీస్ లు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.ఖండిస్తూ.. వెంటనే ఆ కేసును ఎత్తివేయాలి అని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద దన్వాడ లో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా అక్కడ రైతులు ఉద్యమం చేస్తుండగా జనం సాక్షి పత్రికా సంపాదకులు, జర్నలిస్టు రెహమాన్ అక్కడ ప్రత్యక్షంగా లేకపోయినప్పటికీ అతనిని ఎ2 గా చేరుస్తూ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదని, ప్రజా పోరాటాలను పత్రికలో వేయడమే తప్పు అయితే ఇక పత్రికలు ఎందుకు అని, ఒక తెలంగాణ ఉద్యమ కారుడు, జర్నలిస్ట్, ప్రజా సమస్యలపై నిరంతరం తన గొంతు , ప్రజల గొంతుకను వినిపించటమే నేరమా, ఇలా సమస్యలను వెలుగెత్తి ప్రజల తరుపున పోరాడే వారిపై కేసులు పెట్టడం ఎక్కడి న్యాయం అన్నారు.. కేంద్రంలో రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను అణిచివేసే కుట్ర మాత్రమే అని విమర్శించారు..ఇప్పటికే జర్నలిస్ట్ సంఘాలు, చిన్న మధ్య తరహా పత్రికల సంఘం కూడా రెహమాన్ పక్షాన అండగా నిలవడం సంతోషదాయకం అని, వెంటనే రెహమాన్ పై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు..



– పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్ కార్మిక సంక్షేమ సంఘం..

## ఇందిరమ్మ ఇళ్లు అర్హులకి ఇవ్వాలి..మీ కార్యకర్తలకు కాదు అందే బాబయ్య..

– ఎమ్మెల్యే ఉద్దేశించి మాట్లాడుతున్న అందే బాబన్నా



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 06 : పరుఖ్ నగర్ మండలంలోని జోగమ్మ గూడెం గ్రామాన్ని బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య సందర్శించారు. గ్రామంలో ఎదురయ్యే ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు తీవ్రమైన అవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన పేదల్ని నిర్లక్ష్యం చేసి కాంగ్రెస్ నాయకుల కుటుంబాలకే దుర్వినియోగంగా ఇళ్లు కేటాయించడం జరుగుతోందని వాపోయారు. ఇప్పటికే ఇండ్లు కట్టుకున్న వారు, ఆర్థికంగా ఉన్నవారు ఇండ్లు పొందుతుండగా%ఔ% నిజంగా పేదలు అద్దె ఇండ్లలో అల్లాడిపోతున్నారంటే ఇక సామాజిక న్యాయం ఎక్కడ ఉన్నదని వారు ప్రశ్నిస్తున్నారు జోగమ్మ గూడెంలో మౌనిక అనే మహిళ ఇంటి పైకప్పు సంవత్సరానికి పైగా కూలిపోగా, ఇప్పటికీ ఆమెకు ఇల్లు మంజూరు కాలేదని ప్రజలు వివరించారు. ఇదే పరిస్థితి పలువురు అర్హులకూ ఎదురవుతోందని వివరించారు.ఈ సందర్భంగా అందే బాబయ్య తీవ్రంగా స్పందిస్తూ%ఔ%"ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి, గెలిచిన తర్వాత పేదల కోసం కంట తడి కూడా కారపెట్టని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిద్ర లేవాలి. అర్హులను గుర్తించి వెంటనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి. లేకపోతే బీజేపీ తరుపున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఎలక్షన్ మాత్రమే పార్టీలు తర్వాత ప్రజలని పట్టించుకోవాలని ఎమ్మెల్యే వెంటనే స్పందించి అర్హులను గుర్తించి ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రశాంత్ ముదిరాజ్, రఘు గౌడ్, రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు..

## ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



– ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
– ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
– హాజరైన బీఆర్ఎస్ నాయకులు మురళి యాదవ్

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 06 : ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నందిగామ మండలం లోని శ్రీనివాసులగూడ గ్రామంలో ఆంజనేయ స్వామి ధజస్తంభ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మురళీ యాదవ్ మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఈట గణేష్ వంకాయల నారాయణ రెడ్డి, కట్న రవీందర్,విట్టల్, గొర్లపల్లి అశోక్, గోవింద్ అశోక్,పాట్వరి శ్రవణ్, దామోదర్ రెడ్డి,నర్సిములు, చంద్ర రెడ్డి, కట్న శ్రీశైలం,కుమార్ గౌడ్, హన్మంత్ రెడ్డి, రాంరెడ్డి,మొయినోదిన్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,కుమ్మరి క్రిష్ణ,ఈదులపల్లి గణేష్ గౌడ్, రాజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, యాదగిరి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శివ చారి, అబ్బాస్, కోరె రాజు, బంద కుమార్ తదితరులు..

# 100 ఎకరాల పైగా రైతుల పట్టా భూములను లావణ్య పట్టా గా భూములుగా చిత్రీకరించిన గత రెవెన్యూ అధికారులు

**వెంటనే పట్టా భూములుగా మార్చండి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ శ్రీను నాయక్**

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 06 : ఫరూక్ నగర్ మండలంలోని కడియాలకుంట తండాలో భూభారతి రెవెన్యూ సదస్సు లో పలు సమస్యలను వెలుగులో వచ్చాయి బూర్గుల గ్రామ రెవెన్యూ పరిధిలో కడియాల కుంట తండా గ్రామంలో సర్వే నంబర్ 887. 889.890. 11.13 14.15.4 ఈ సర్వే నంబర్ లో గతంలో రైతుల పట్టా భూమిగా ఉన్న భూమి తర్వాత కాలంలో గత రెవెన్యూ అధికారులు సీలింగ్ భూమిక మార్చారు కాబట్టి ఇట్టి విషయాన్ని మం విషయంపై గ్రామ రైతులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ తో కలిసి ఈ సదస్సులో ఫరూక్నగర్ డిప్యూటీ తాసిల్దార్ ఆనంద్ సింగ్ ను కలసి సమస్యను విన్నవించారు విచారణ చేసి వెంటనే పట్టా భూమిక మారుస్తామని డిప్యూటీ తాసిల్దార్ హామీ ఇచ్చారు పాల్గొని తమ సమస్యలను డిప్యూటీ తాసిల్దార్ దృష్టికి తీసుకురావడం జరిగింది. గ్రామ పరిధిలోని దాదాపు 100 ఎకరాల పొలం గతంలో కొందరు అధికారులు అత్యాశతో పట్టా భూములను లావని భూములుగా చిత్రీకరించి ప్రజలను తికమక పెట్టారు. ఈ భూమి యొక్క రికార్డులను తక్షణమే పరిశీలించిన డిప్యూటీ తాసిల్దార్ ఆనంద్ సింగ్ ఈ భూమి రైతుల యొక్క పట్టా భూములుగా రికార్డులో ఉన్నాయని వివరించడం జరిగింది. రైతుల యొక్క అప్లికేషన్లను తీసుకొని త్వరలో వాటి యొక్క పరిష్కారాన్ని చూపెడతానని హామీ ఇచ్చారు. తాసిల్దార్ మాట్లాడుతూ.. రైతుల యొక్క సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో గ్రామ రైతులు కార్మికులు రైతులు సేవ్య నాయక్ తావు సింగ్ సందీప్ రాజు రమేష్. గోపి రవీందర్. జగన్ తదితరులు పాల్గొన్నారు..

# ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

తొలిఅడుగు, వైరా, జూన్ 06 : త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ అల్లా దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఈద్- అల్- అదా (బక్రీద్) పండుగ సందర్భంగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలన్నారు. దాన ధర్మాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని అన్నారు. త్యాగం, సేవకు చిహ్నంగా బక్రీద్ పండుగ నిలుస్తుంది అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలాషించారు. అల్లా దయతో ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు.



# (ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు,పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్, ఐపీఎస్.)

తొలిఅడుగు, ప్రకాశం జిల్లా, జూన్ 06 : మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న ఐదుగురికి జైలు శిక్ష మరియు జరిమానా విధించిన గౌరవ గిద్దలూరు కోర్ట్ వారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. అన్ని పోలీసు స్టేషన్ ల పరిధిలో బ్రీతింగ్ ఎనలైజర్‌తో పరీక్షలు చేసి డ్రంకన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసినారు. డ్రంకన్ డ్రైవింగ్ టెస్ట్ లలో పట్టుబడిన వారిని గిద్దలూరు గౌరవ కోర్ట్ వారి ముందు హాజరు పరచగా, వారికి గౌరవ న్యాయస్థానం వారు జైలు శిక్ష మరియు జరిమానా విధించారు. గిద్దలూరు టౌన్ పోలీస్ పరిధిలో గిద్దలూరు సీఐ సురేష్ మరియు సిబ్బంది కలసి డ్రంకన్ డ్రైవింగ్ తనిఖీలు చేస్తుండగా పలువురిని పట్టుకోవటం జరిగింది. డ్రంకన్ డ్రైవింగ్ తనిఖీల్లో పట్టుబడ్డ ఐదుగురిని గౌరవ గిద్దలూరు అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు వారి ముందు హాజరు పరచగా, గురువారం గౌరవ జడ్జి శ్రీ కె. భరత్ చంద్ర గారు ఒక్కరికి మూడు రోజులు మరియు మరొకరికి ఐదు రోజులు జైలు శిక్ష, ఇద్దరికీ 10,000 రూపాయలు జరిమానా మరియు ఒకరికి 10,000 రూపాయలు జరిమానా మరియు ఆరు నెలల వరకు ఎలాంటి వాహనాలు పడకుండా లైసెన్స్ ను డిస్ క్వాలిఫై చేస్తూ గౌరవ జడ్జి తీర్పు విధించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురైతే తీవ్రముగా గాయపడటం, ప్రాణాలు కోల్పోవడం లాంటివి జరిగి కుటుంబా లు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటాయని, మీ మీద ఆధారపడే కుటుంబ సభ్యులు రోడ్డున పడే పరిస్థితి వస్తుందన్నారు. వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్స్ రూల్స్ పాటించాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని జిల్లా ఎస్పీ అన్నారు.



# నివాళులు అర్పించిన గిద్దలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కె.పి నాగార్జున రెడ్డి

తొలి అడుగు, ప్రకాశం జిల్లా, జూన్ 06 : ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండల ఎంపీపీ వేగినాటి ఓసురా రెడ్డి అమ్మ గారు ఒంగోలు కిమ్స్ అసుపత్రి నందు గురువారం రాత్రి మరణించినారు .. ఆయన స్వగ్రామం ఖాజీపురంలో ఆమె పార్తీవ దేహానికి నివాళులు అర్పించిన గిద్దలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, కేపీ.నాగార్జున రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు.ఆయన అభిమానులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి




**- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు**
**- ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ**

తొలిఅడుగు, కరీంనగర్, జూన్ 06 : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా..

జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కరీంనగర్, హుజురాబాద్ లో ఇచ్చిన ఇళ్ళ స్థలాల సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకై పల్లెనిద్ర

**- ఎస్సై సంపత్ కుమార్**




తొలి అడుగు, :ప్రకాశం జిల్లా, జూన్ 06 : ప్రకాశం జిల్లా, ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పరిధిలో ఉన్న పుల్లలచెరువు మండలంలోని గ్రామాల్లో శాంతి భద్రతలు రక్షణ మత్తు పదార్థాలపై యువతకు అవగాహన వంటి కార్యక్రమాల్లో భాగంగా పుల్లలచెరువు గ్రామంలో గురువారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై .ఎల్ సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. గ్రామాల్లో రాజకీయ పార్టీలకు కుల.మతలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని. ముఖ్యంగా యువత గొడవలు కొట్లాటలు పడి మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు గంజాయి నాటుసార డ్రగ్స్ వంటి ముత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక



# 5 సినిమాలు చేస్తే రెండే హిట్స్.. సోషల్ మీడియా సెన్సేషన్ ఈ చిన్నది..

తొలి అడుగు, చాలా మంది హీరోయిన్స్‌కు అందం అభినయం ఉన్నా.. అదృష్టం లేక రాణించలేకపోతోన్న ముద్దుగుమ్మలు చాలా మంది ఉన్నారు. కొంతమంది ఇండస్ట్రీలో సక్సెస్ కాలేక సినిమాలకు దూరం అయ్యారు. కొంతమంది మాత్రం ఇప్పటికీ ప్రయత్నాలు చేస్తున్నారు. పైన కనిపిస్తున్న ముద్దుగుమ్మ కూడా అంతే చేసింది తక్కువ సినిమాలే కానీ కుర్రాళ్లను విపరీతంగా ఆకట్టుకుంది. తన అందంతో కుర్రకారు మతిపోగొట్టింది. మొదటి సినిమాతో సూపర్ హిట్ అందుకున్న ఈ చిన్నది.. ఇప్పుడు సక్సెస్ కోసం గట్టిగానే ప్రయత్నిస్తోంది. మొదట్లో పద్ధతిగా కనిపించిన ఈ అమ్మడు.. ఇప్పుడు గ్లామర్ గేట్లు ఎత్తేసింది. ఈ బ్యూటీ అందాలు తట్టుకోవడం కష్టమే మరి. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టారా.? పై ఫొటోలో మొఖం దాచేసుకున్న ఆ బ్యూటీ ఎవరో కాదు.. హైదరాబాదీ అమ్మాయి ఫరియా అబ్దుల్లా.. 2021లో తెలుగులో వచ్చిన జాతిరత్నాలు సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది ఈ పొడుగుకాళ్ల సుందరి. సినిమాల్లోకి రాకముందు మోడలింగ్, థియేటర్ ఆర్టిస్ట్‌గా, యూట్యూబర్‌గా పలు వీడియోలు చేసింది. అలాగే ఓ వెబ్ సిరీస్ లోనూ నటించింది. అఖిల్ హీరోగా నటించిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలో చిన్న పాత్ర చేసింది. అలాగే నాగార్జున, నాగ చైతన్య బంగార్రాజు సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. ఆ హీరోయిన్ అంటే నాకు పిచ్చి.. ఆమెతో నటించాలని ఉంది.. ఆతర్వాత లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్. రవితేజ రావణాసుర, రీసెంట్ గా అల్లరి నరేష్ హీరోగా నటించిన ఆ ఒక్కటీ అడక్కు సినిమాలు చేసింది. కానీ ఈ సినిమాలు ఫరియా అబ్దుల్లా సక్సెస్ తెచ్చిపెట్టలేదు. ఇక ఇప్పుడు మత్తు వదలరా 2 సినిమాలో నటించింది. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా గ్లామరస్ గా కనిపించి మెప్పించింది. ఈ సినిమాతో సెకండ్ హిట్ అందుకుంది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఆకట్టుకుంటుంది. ఈ మధ్యకాలంలో తన అందాలతో ఆకట్టుకుంటోంది ఈ బ్యూటీ. హాట్ హాట్ ఫొటోలతో సోషల్ మీడియాలో హీట్ పుట్టిస్తోంది ఈ అమ్మడు.

# నువ్వు నిజంగా లక్కీవయ్యా దుల్కర్



తొలి అడుగు, తండ్రి మమ్ముట్టిలా వేగంగా సినిమాలు చేయకపోయినా ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్న దుల్కర్ సల్మాన్ దానికి తగ్గట్టే గొప్ప ఫలితాలు అందుకుంటున్నాడు. తెలుగులో చేసిన మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్ లే అందుకు ఉదాహరణగా చెప్పొచ్చు. ప్రస్తుతం దగ్గుబాటి రానా నిర్మాణంలో ఉన్న కాంతా మీద ఇన్ సైడ్ టాక్స్ చాలా పాజిటివ్ గా ఉన్నాయి. అయితే హఠాత్తుగా దుల్కర్ ని లక్కీ అనేందుకు కారణాలున్నాయి. ఇవాళ విడుదలైన థగ్ లైఫ్ మీద ఎలాంటి టాక్ నడుస్తోందో చూస్తున్నాం. డివైడ్ వచ్చినా ఏదో అనుకోవచ్చు కానీ అత్యధిక శాతం స్పందనలు ప్రతికూలంగా ఉన్నాయి. స్క్రిప్ట్ రాసుకున్న స్టేజిలో శింబు కన్నా ముందు మణిరత్నం ఎంచుకున్న ఆర్టిస్ట్ దుల్కర్ సల్మానే. అప్పట్లో మీడియా అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. అదే సమయంలో లక్కీ భాస్కర్ ఒప్పుకున్న దుల్కర్ థగ్ లైఫ్ కు సరిపడా డేట్లు ఇవ్వలేని నిస్సహాయతతో నో చెప్పేసాడు. కానీ మల్లువుడ్ టాక్ ప్రకారం ఆ పాత్రలో బలం లేదని తెలిసే తప్పుకున్నాడని అంటారు. ఎలాగూ మణిరత్నం డైరెక్షన్లో నటించే అదృష్టం ఓకే బంగారంతో తీరిపోయింది కాబట్టి మళ్ళీ నెరవేర్చుకునే ఉద్దేశం లేదు. దీంతో అన్ని కోణాల్లో అలోచించి థగ్ లైఫ్ ని దుల్కర్ సల్మాన్ స్కిప్ కొట్టడం చాలా మంచిదయ్యిందని ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. ఎందుకంటే శింబు క్యారెక్టర్ ని తీర్చిదిద్దిన విధానం ఏ మాత్రం పండలేదు సరికదా దానికిచ్చిన నెగటివ్ ట్విస్ట్ తెరమీద పేలలేదు. పైగా హీరోయిన్ లేకుండా త్రిష పాత్రతో ముడిపెట్టడం ఫ్యామిలీ ప్రేక్షకులు ఏ మాత్రం జీర్ణించుకునేలా లేదు. ఒకవేళ చేసి ఉంటే దీని వల్ల దుల్కర్ కు వచ్చే నష్టమే తప్ప లాభం లేదు. అందుకే స్మూత్ గా మిస్ చేసుకున్నాడు.

# సింగిల్ షెడ్యూల్లో స్టార్ హీరో సినిమా?



తొలి అడుగు, ఈ రోజుల్లో చిన్న సినిమాలకు సైతం వర్కింగ్ డేస్ పెరిగిపోతున్నాయి. ఇక కొంచెం స్టార్ ఇమేజ్ ఉన్న హీరో సినిమా అంటే చాలు.. నెలలు నెలలు తీస్తూ పోతారు. పెద్ద సినిమా సంగతైతే చెప్పాల్సిన పని లేదు. సంవత్సరాలు గడిచిపోతాయి. తీరా చూస్తే అంత గొప్ప ఔట్ పుట్ ఏమీ కనిపించదు. సినిమాను వేగంగా పూర్తి చేస్తే బడ్జెట్లు ఎలా నియంత్రణలో ఉంటాయి, సినిమా క్లిక్ అయితే ఎంత మంచి లాభాలు వస్తాయన్నది 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి చిత్రాలు ఉదాహరణ. ఇప్పుడు రవితేజ కొత్త చిత్రానికి ఇదే సూత్రాన్ని పాటించబోతున్నట్లు సమాచారం. నేను శైలజ, చిత్రలహరి లాంటి హిట్ మూవీస్ తీసి.. మధ్యలో కొంచెం డౌన్ అయిన కిషోర్ తిరుమల ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నాడు. ఏ హడావుడి లేకుండా ఉన్నట్లుండి ఈ చిత్రాన్ని ప్రకటించారు. నేరుగా సంక్రాంతి రిలీజ్ అని పోస్టర్ మీద వేసేశారు కూడా. అనౌన్స్ చేసిన ఏడు నెలల్లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ నెల 12న రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలు కాబోతోంది. ఈ సినిమాను ఒకప్పటి స్టయిల్లో సింగిల్ షెడ్యూల్లో పూర్తి చేయడానికి చిత్ర బృందం పక్కా ప్లాన్‌తో రంగంలోకి దిగుతోందట. జులై నెల చివరికల్లా టాకీ పార్ట్ మొత్తం పూర్తి చేసేలా టైట్ షెడ్యూల్స్ మధ్య పని చేయబోతున్నారు. స్క్రిప్టు పకడ్బందీగా రెడీ కావడం.. షూటింగ్ షెడ్యూళ్లు కూడా పక్కాగా ప్లాన్ చేయడంతో అనుకున్నట్లే షూట్ పూర్తి చేస్తామని చిత్ర బృందం ధీమాగా ఉంది. రవితేజ ఈ సినిమా కోసం బల్క్ డేట్లు ఇచ్చేశాడట.

# సూర్యని వెనకేసిన నాని ఆధిపత్యం





తొలి అడుగు, థియేటర్ రన్ పూర్తయ్యాక స్టార్ హీరోల సినిమాలకు ఓటిటి వ్యూస్ కూడా వాళ్ళ ప్రామాణికతకు కొలమానంగా మారుతున్నాయి. హిట్టు ఫ్లాపుతో సంబంధం లేకుండా డిజిటల్ ఆడియన్స్ ని ఎంత మేరకు ఆకట్టుకుంటున్నారనే అంశాన్ని సదరు కంపెనీలు సీరియస్ గా పరిశీలిస్తున్నాయి. దీన్ని బట్టే తర్వాత కొనబోయే వాళ్ళ సినిమాలకు ఎంత రేట్ పెంచవచ్చో నిర్ణయించుకుంటున్నాయి. నాని ఈ విషయంలో విజయం సాధిస్తున్నాడు. చావాను మించిపోయేలా కోర్ట్ నెట్ ఫ్లిక్స్ లో అనూహ్య ఫలితాలు నమోదు చేయడం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరిచింది. రెండు మూడు వారాల పాటు ఈ ట్రెండ్ కొనసాగింది. తాజాగా హిట్ 3 ది థర్డ్ కేస్ తో అలాంటి ఫీట్ మరోసారి నమోదు చేస్తున్నాడు. ఇటీవలే స్ట్రీమింగ్ కు వచ్చిన హిట్ 3 వారం తిరక్కుండానే 4.2 మిలియన్ల వ్యూస్ తో దూసుకుపోతుండగా దాని కన్నా జస్ట్ ఒక్క రోజు ముందు వచ్చిన రెట్రో 2.5 మిలియన్ల వ్యూస్ తో వెనుకబడింది. సక్సెస్ అయిన మూవీకి డిజాస్టర్ తో పోలికేంటని అనవచ్చు. ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే ఓటిటిలో ఈ పోలికలు సహజం. అన్ని భాషల్లో సూపర్ ఫ్లాప్ గా నిలిచిన అజిత్ విడాముయర్చి ఇదే ప్లాట్ ఫార్మ్ లో ఎక్కువ శాతం చూశారు. ఆ మాటకొస్తే సల్మాన్ ఖాన్ సికందర్ ఇప్పుడు హిట్ 3 ది థర్డ్ కేస్ కన్నా ఒక ర్యాంక్ ముందు ఉంది. సో నాని ఓటిటి మార్కెట్ లో ఎంత బలమైన బ్రాండ్ సృష్టించుకుంటున్నాడో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. అయితే ఇక్కడో నెగటివ్ పాయింట్ కూడా చెప్పుకోవాలి. హిట్ 3 వ్యూస్ బాగున్నాయి కానీ ఆశించిన స్థాయిలో ఇంకా అద్భుతాలు చేయడం లేదు. ఏ సర్టిఫికెట్ వల్ల థియేటర్ లో మిస్సైన వాళ్ళు డిజిటల్ లో భారీగా చూస్తారని నెట్ ఫ్లిక్స్ ఆశిస్తోంది.

# ఆర్సీబీకి షాకుల మీద షాకులు.. తొక్కిసలాట కేసులో విరాట్ కోహ్లీ ఫ్రెండ్ అరెస్ట్..



తొలి అడుగు, 11 మందిని బలి తీసుకున్న =జదీ విజయోత్సవ సంబరాల వ్యవహారం– కర్నాటక ప్రభుత్వాన్ని షేక్ చేస్తోంది. నిన్న బెంగళూరు సీపీతోపాటు మొత్తం ముగ్గురు సీనియర్ అధికారులపై వేటు వేసిన ప్రభుత్వం, ఎవ్వరినీ వదిలేది లేదని అంటోంది. అటు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రతినిధిని కూడా. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట కేసులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(=జదీ) ఫ్రాంచైజీకి ఇబ్బందులు మొదలయ్యాయి. ఈ కేసులో ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సొసాలే అరెస్ట్ అయ్యారు. విక్టరీ పరేడ్‌కు సంబంధించి నిఖిల్ అనధికారికంగా ప్రమోషన్స్ చేశారని, అనుమతి లేకుండా వేడుకలు నిర్వహించారని పోలీసులు ఆరోపిస్తున్నారు. ముంబైకి వెళుతుండగా బెంగళూరు కెంపెగౌడ ఎయిర్‌పోర్ట్‌లో నిఖిల్‌ను కర్ణాటక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిఖిల్‌తో పాటు ఐచీూ సిబ్బంది సునీల్ మాథ్యూ, కిరణ్, మరో వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. కబ్బన్‌పార్క్ పోలీస్ స్టేషన్‌లో నలుగురిపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అటు ఆర్సీబీ విజయోత్సవ వేడుక నిర్వాహకులు, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ శంకర్, ట్రెజరర్ జైరామ్ పరారీలో ఉండగా.. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, =జదీ విజయోత్సవ పరేడ్‌లో జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆర్సీబీ ప్రమోషనల్ బ్రాండింగ్‌లో నిఖిల్ కీలక పాత్ర వ్యవహరిస్తున్నాడు. నివేదికల ప్రకారం.. 2008 నుంచి నిఖిల్ ఆర్సీబీతో ఉన్నాడు. ఐపీఎల్ 2025లో ఆర్సీబీ ఆడిన ప్రతీ మ్యాచ్‌లోనూ అనుష్క శర్మతో పాటు కనిపించిన ఓ మహిళ మీకు గుర్తుందా.? ఆమె మరెవరో కాదు.. నిఖిల్ సొసాలే భార్య మాళవిక నాయక్. నిఖిల్‌లాగే.. ఆమె వ్యాపార అభివృద్ధిలో పాత్ర పోషించడమే కాకుండా.. వ్యాపార భాగస్వామిగా కీ రోల్‌లో ఉన్నారు. విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ, నిఖిల్, మాళవికల మధ్య సన్నిహిత సంబంధం ఉంది. బెంగళూరు తొక్కిసలాట కేసు విషయంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సీరియస్‌గా ఉన్నారు. దీనికి బాధ్యులైనవారు ఎవరైనా విడిచిపెట్టేది లేదని క్లారిటీ ఇచ్చారు. అందులో భాగంగానే ఆయన స్టేట్ పోలీస్ కమిషనర్ సహా పలువురు అధికారులను సస్పెండ్ చేశారు.

# ఆ బ్యాట్స్ మెన్ అనుభవం టీమిండియాకు ఉపయోగం



తొలి అడుగు, ఇంగ్లాండ్‌తో టీమిండియా టెస్టు మ్యాచ్‌లు ఆడనున్న నేపథ్యంలో కరుణ్ నాయర్ పునరాగమనంపై భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించారు. దేశవాళీలో అద్భుత ప్రదర్శన చేసి టీమిండియాలోకి వచ్చారని ప్రశంసించారు. ఇంగ్లాండ్ టూర్‌లో కరుణ్ అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇంగ్లాండ్ కౌంటీ క్రికెట్ ఆడడంతో ఇక్కడి పరిస్థితులపై కరుణ్‌కు మంచి అవగాహన ఉందని, ఈ టూర్‌లో అతడు కీలకం కానున్నాడని కొనియాడారు. కరుణ్ నాయర్ అనుభవం టీమీండియాలో ఎంతో మేలు చేస్తుందని స్పష్టం చేశారు. 2017లో టీమిండియా తరుపున అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడని, మళ్లీ ఇప్పుడు జట్టులోకి వచ్చారని పేర్కొన్నారు. యువ క్రికెటర్లకు ఒకటే చెబుతున్నానని, అత్యున్నత ప్రదర్శన చేస్తే జట్టులోకి వస్తారని, టీమిండియా తలుపులు తెరిచి ఉంటాయని గంభీర్ వివరించారు. ఒకటి రెండు మ్యాచ్‌లు చూసి తాము అభిప్రాయానికి రావడంలేదని, నిలకడగా పరుగులు సాధిస్తేనే జాతీయ జట్టులో చోటు దక్కుతుందన్నారు. రంజీ ట్రోఫీలో 863 పరుగులు, విజయ్ హజారే ట్రోఫీలోనే 779 పరుగులు, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 255 పరుగులు చేసి మంచి ఫామ్‌లో ఉన్నారు. మూడు ట్రోఫీల్లో తొమ్మిది సెంచరీలు, ఆరు హాఫ్ సెంచరీలు చేసి మంచి ఫామ్ లో ఉన్నాడు.

# ఫైనల్లో సబలెంక, గాఫ్



తొలి అడుగు, ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో టాప్ సీడ్ అరిన సబలెంక (బెలారస్), రెండో సీడ్ కొకొ గాఫ్ (అమెరికా) ఫైనల్‌కు చేరుకున్నారు. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి సెమీ ఫైనల్లో సబలెంక 76, 46, 60తో డిఫెండింగ్ ఛాంపియన్, ఐదో సీడ్ ఇగా స్వియాటెక్ (పోలండ్)ను ఓడించింది. తొ లి రెండు సెట్లలో పోరాటం ఆసక్తిగా సాగింది. ఆరంభ సెట్‌లో ఇటు సబలెంక అటు స్వియాటెక్ సర్వం ఒడ్డి పోరాడారు. ప్రతి పాయింట్ కోసం ఇద్దరు తీవ్రంగా శ్రమించారు. దీంతో పోరులో ఉత్కంఠ తప్పలేదు. సబలెంక, ఇగా తమ మార్క్ షాట్లతో ముందుకు సాగారు. ఎవరి సర్వీస్‌ను వారు కాపాడుకుంటూ ముందుకు సాగారు. వీరి ఆట అభిమానులను కనువిందు చేసింది. ఆసక్తికరంగా సాగిన సెట్ టైబ్రేకర్ వరకు వెళ్లింది. ఇందులో చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకోవడంలో సఫలమైన సబలెంక సెట్‌ను దక్కించుకుంది. రెండో సెట్‌లో కూడా హెూరాహెూరీ పోరు సాగింది. ఈసారి కూడా ఇద్దరు ప్రతి పాయింట్ కోసం సర్వం ఒడ్డారు. కానీ ఈసారి స్వియాటెక్ పైచేయి సాధించింది. తన మార్క్ ఆటతో అలరించిన ఇగా ప్రత్యర్థి సబలెంక జోరుకు బ్రేక్ వేసింది. ఇదే క్రమంలో సెట్‌ను గెలిచి స్కోరును 11తో సమం చేసింది. కానీ ఫలితాన్ని తేల్చే మూడో, చివరి సెట్‌లో సబలెంక ఆకాశమే హద్దుగా చెలరేగి పోయింది. దూకుడైన ఆటతో ఇగాను హడలెత్తించింది. శివమెత్తినట్టు ఆడిన సబలెంక ప్రత్యర్థిక ఒక్క గేమ్ కూడా గెలిచే అవకాశం ఇవ్వలేదు. అలవోకగా సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లింది. మరో సెమీ ఫైనల్లో గాఫ్ విజయం సాధించింది. ఫ్రాన్స్ క్రీడాకారిణి లూయిస్ బైసన్‌తో జరిగిన పోరులో గాఫ్ 61, 62తో జయకేతనం ఎగుర వేసింది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన గాఫ్ అలవోక విజయాన్ని అందుకుంది.

# ఇంగ్లండ్ సిరీస్ సవాల్ వంటిదే..



తొలి అడుగు, ఇంగ్లండ్‌తో జ రిగే ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ తమకు సవాల్ వంటిదేనని టీమిండి యా కెప్టెన్ శుభ్‌మన్ గి ల్ పేర్కొన్నాడు. ఇంగ్లం డ్ పర్యటనకు బయలుదేరి వెళ్లేముందు గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన కోచ్ గౌతం గంభీర్‌తో కలిసి గిల్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా త న వ్యూహాల గురించి వెల్లడించాడు. ఇంగ్లండ్ వంటి బలమైన జట్టును వారి సొంత గడ్డపై ఎదుర్కొవడం అనుకున్నంత తేలి కేం కాదన్నాడు. ఇది కెప్టెన్‌గా తనకు తొలి టెస్టు సిరీస్ కావడంతో కాస్త ఒత్తిడి ఉండడం సహాజమేనన్నాడు. భారత్ వంటి జట్టుకు సారథ్యం వహించడం చాలా కష్టంతో కూడుకున్న అంశమన్నాడు. అయితే తనపై ఎంతో నమ్మకంతో అప్పగించి న సారథ్య బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేందుకు సర్వం ఒడ్డుతానని స్పష్టం చేశాడు. సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్, షమిలు లేకుండా సిరీస్‌లో బరిలో కి దిగుతున్నామని, ఇది అత్యంత క్లిష్టమైన అంశమన్నాడు. ఇ క జట్టును ఏకతాటిపై తెచ్చి ముందుకు సాగుతానన్నాడు. సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా ప్రతి క్రికెటర్‌తో స్నే హంగా ఉంటూ వారి సలహాలు, సూచనలు తీసుకుంటానన్నా డు. ఆటగాళ్లు ఎలాంటిఒత్తిడి లేకుండా ఆడేందుకు పూర్తి స్వే చ్ఛ ఇస్తానని తెలిపాడు. కోచ్ గౌతం గంభీర్ మాట్లాడుతూ క రుణ్ నాయర్ వంటి ఆటగాడు జట్టులో చేరడం ఆనందంగా ఉందన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన నా యర్ ఇంగ్లండ్ గడ్డపై కూడా మెరుపులు మెరిపిస్తాడనే నమ్మకం తనకుందన్నాడు. ఇక శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదంటే దానికి అతని ఫామే కారణమన్నాడు. ఫామ్‌లో ఉన్న ఆ టగాళ్లకు జట్టులో చోటు ఎప్పుడూ ఉంటుందన్నాడు. అయ్యర్ విషయంలో తన పాత్ర ఏమీ లేదని గంభీర్ వివరించాడు.

# తొక్కిసలాట ఘటనలో బాధితులకు ఆర్‌సిబి అండ



తొలి అడుగు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్ విజయోత్సవాల సందర్భంగా చి న్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మం ది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన దేశా న్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనిపై భారత రాష్ట్రపతి, ప్రధా న మంత్రితో సహా పలువురు ప్రముఖులు మృతుల కుటుం బ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. కర్ణాటక ప్రభుత్వం తరఫున సంఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించారు. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) యాజమాన్యం కూడా బాధితుల కుటుంబాలకు తనవంతు చేయూత అందించేందుకు ముందుకు వచ్చింది. తొక్కిసలాటలో మృతి చెందిన ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని ఆర్‌సిబి యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. అంతేగాక గాకుండా ఘటనలో గాయపడిన వారి చికిత్స కోసం ఆర్‌సిబి కేర్స్ పేరిట నిధులు సేకరించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు ఆర్‌సిబి ఒక ప్రకటనను విడుదల చేసింది. తొక్కిసలాట వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాం. ఇది చాలా విషాధకర ఘటన. ఇలాంటి సంఘటన జరుగుతుందని కలలో కూడా ఊహించలేక పోయాం. దుర్ఘటనలో పలువురు మృతి చెందడం తమను ఎంతో కలచి వేసింది. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తున్నాం. బాధిత కుటుంబాలకు ఆర్‌సిబి అండగా ఉంటుంది. మీడియాలో వచ్చిన కథనాలతో మాకు ఘటన గురించి తెలిసిందే. సంఘటన విషయం తెలియగానే తామంతా షాక్‌లోని వెళ్లిపోయాం. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని తాము కోరుకుంటున్నామని ఆర్‌సిబి యాజమాన్యం తన ప్రకటనలో పేర్కొంది. మరోవైపు ఈ ఘటనపై ఆర్‌సిబి స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశాడు. అభిమానులు పెద్ద సంఖ్యలో స్టేడియానికి తరలిరావడంతో ఈ విషాధ ఘటన చేసుకుందన్నాడు. ఇది తనను ఎంతో మనోవేదనకు గురి చేసిందని పేర్కొన్నాడు.